స్వగ్రామానికి చేరిన మల్లేశ్ మృతదేహం

జన్నారం, ఫిబ్రవరి 15 : మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన మల్లేశ్(43) కొద్దిరోజుల క్రితం ఓమాన్ దేశంలో గుండె పోటుతో మృతి చెందగా శనివారం మల్లేశ్ మృతదేహం స్వగ్రామానికి చేరుకున్నది. అతని మృతదేహం స్వగ్రామానికి చేరడంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహం వద్ద రోదించడం అక్కడకు వచ్చిన వారికి కంట తడి తెప్పించాయి.

ఇంటర్నల్ మార్కులపై తనిఖీ

దండేపల్లి, ఫిబ్రవరి15: దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పదవతరగతి ఎఫ్ఏ-1, ఎఫ్ఏ-2, ఎఫ్ఏ-3, ఎఫ్ఏ-4 అంతర్గత మార్కులను తనిఖీ బృందం సభ్యులు పరిశీలించారు. ఆన్‌లైన్లో చేసిన మార్కుల జాబితాలు, విద్యార్థులకు ప్రాజెక్టు మార్కులను సరి చూశారు. అనంతరం ఆయా హెచ్ఎం చిన్నయ్యకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సుదర్శన్, శ్రీనివాస్, బృంద సభ్యులు ఉపాధ్యాయులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కన్నెపల్లి, ఫిబ్రవరి 15 : సుప్రజ పీపుల్ ఫర్ పీపుల్స్ సంస్థ ఆధ్వర్యంలో వీగాం ప్రభుత్వ పాఠశాలలోని సుమారు 200 మంది విద్యార్థులకు రూ. 60 వేల విలువైన స్టడీ మెటీరియల్ అందించినట్లు సంస్థ అధ్యక్షుడు జనగామ అభిలాష్, ప్రధాన కార్యదర్శి కంటెవాడ నగేశ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోటపల్లి, ఫిబ్రవరి 15 : కోటపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పారిపెల్లి సుప్రియ అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో విభాగంలో ప్రతిభ చూపిన సుప్రియ ఈ నెల 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంటుందని వివరించారు. సుప్రియను హెచ్ఎం, పీఎస్ హెచ్ఎం మధునయ్య సార్, ఉపాధ్యాయులు లావణ్య, పీడీ శ్రీకాంత్, తోట ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఫుడ్ ఫెస్టివల్

నస్పూర్, ఫిబ్రవరి 15 : మంచిర్యాలలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో శనివారం ఫుడ్‌సైన్స్ న్యూట్రిషన్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పల్లె భూమేశ్ ప్రిన్సిపాల్ అనితా ఠాకూర్, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ హెడ్ శ్రావణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రదర్శన

హాజీపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో

హాజీపూర్, ఫిబ్రవరి 15 : హాజీపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ఎంపీపీ కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రదర్శనగా ఉంచారు. ఈ నెల 11న పోలింగ్ స్టేషన్ల ముసాయిదాను ప్రదర్శించగా రాజకీయ ప్రతినిధులతో సమావేశమై సలహాలు, అభ్యంతరాలను పరిష్కరించి శనివారం పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు ఎంపీపీ, పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించారు. పోలింగ స్టేషన్ల తుది జాబితా ప్రదర్శనలో ఎంపీడీవో ప్రసాద్, సీనియర్ అస్టిటెంట్ కొండయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జిల్లాలో ఎంపిటీసీల పోలింగ్ స్టేషన్ల తుది జాబితా

జిల్లాలోని 16 మండలాలలో 16 జడ్పీటీసీ, 129 ఎంపిటీసీ స్థానాలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను మండలాల వారీగా మహిళా, పురుషుల, ఇతర ఓటర్ల వివరాలను శనివారం జిల్లా, మండల ప్రజా పరిషత్ , పంచాయతీ కార్యాలయల్లో ప్రదర్శనకు ఉంచారు.

మండలం	ఎంపిటీసీలు	పోలింగ్ స్టేషన్లు	ఓటర్లు
బెల్లంపల్లి	8	41	23,432
భీమారం	5	26	13,181
భీమిని	5	24	11,500
చెన్నూర్	9	53	26,566
దండేపల్లి	14	78	42,135
హాజీపూర్	6	31	16,990
జైపూర్	10	53	30,757
జన్నారం	15	85	44,260
కన్నెపల్లి	5	30	15,555
కాసిపేట	9	52	26,521
కోటపల్లి	9	53	27,036
లక్షెటిపేట	8	47	25,181
మందమర్రి	5	21	11,461
నెన్నెల	7	35	19,352
తాండూర్	9	53	27,706
వేమనపల్లి	5	32	15,238
మొత్తం	**129**	**714**	**3,76,852**

దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

నస్పూర్, ఫిబ్రవరి 15 : జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రటకనలో తెలిపారు. జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఈ నెల 17న మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్‌హాలులో, చెన్నూరు , కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల వారికి ఈ నెల 18న చెన్నూరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాలులో, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్,అర్బన్ ప్రాంతాల వారికి ఈ నెల 19న బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలీ భవన్ సమీపంలోని సింగరేణి కళావేదికలో, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఈ నెల 20న లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అథ్లెటిక్స్‌లో 'కృష్ణవేణి' విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో డైరెక్టర్ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజా రమేశ్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 :మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం వేదికగా ఈనెల 13న అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఈ.మారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యూత్ అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పథకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ యం. రాజా రమేశ్ తెలిపారు. అండర్-14 విభాగంలో కే. దీక్ష (ఏడవ తరగతి) త్రయాత్లాన్ లో సిల్వర్ మెడల్స్ ను, అండర్-16 విభాగంలో ఓ. రుచిత (9వ తరగతి) లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ ను, 400 మీటర్స్ పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్‌ను ఎం. సింధుజ (9వ తరగతి) జావలిన్ త్రోలో బ్రాంజ్ మెడల్‌ను, ఓ. నిత్య శ్రీ (9వ తరగతి) షాట్ పుట్ లో గోల్డ్ మెడల్ ను సాధించారని పేర్కొన్నారు. ఈ నెల 18న ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి యూత్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు వీ మల్లేశ్ యాదవ్, ఎస్. సంతోష్ యాదవ్ అభినందించారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

ప్రశంసా పత్రాలను అందజేస్తున్న హెచ్ఎం

మందమర్రి, ఫిబ్రవరి 15: క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లానికి దోహద పడతాయని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. కార్మెల్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పాఠశాల స్థాయి క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిథి హాజరై పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. విద్యార్థులకు పరుగు పందెం, లాంగ్ జంప్ పోటీలను నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం ఫాదర్ డాక్టర్ జీవీఆర్ రెక్స్ మెడల్స్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు కే.అమర్, కే.కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీవోఈ విద్యార్థుల ప్రతిభ అభినందనీయం



ప్రతిభ చూపిన విద్యార్థులతో డీఐఈవో అంజయ్య

బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 : బెల్లంపల్లి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే.అంజయ్య ప్రశంసించారు. జేఈఈ మెయిన్స్‌లో లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులను ఆయన శనివారం అభినందించారు. ప్రిన్సిపాల్ దూట శ్రీధర్, పాఠశాల కళాశాల అధ్యాపకబృందాన్ని కూడా ప్రత్యేకంగా అభినందించారు.

పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రదర్శన

కాసిపేట, ఫిబ్రవరి 15 : కాసిపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీటీసీల వారీగా పోలింగ్ కేంద్రాల తుది జాబితాను అధికారులకు ప్రదర్శన చేశారు. 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పురస్కరించుకొని ఎంపీటీసీల వారీగా పోలింగ్ కేంద్రాలను ఫైనల్ జాబితాను నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో శేఖ్ సఫ్దర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి కుమార్, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By this deed I, The under signed **SHAIK ALI BABA S/o. HASSAN ALI** R/o. H.No. 1-2-19/A6, Street: Edigaon, Mdl: Nirmal Urban, Dist. Nirmal, State: Telangana have changed my name to **SHAIK ALI S/o. HASSAN ALI** For all Future Purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

● మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 : మహిళలు స్వయం శక్తితో ఎదగాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను స్వయం సహాయక సంఘాల సభ్యులు, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన క్యాంటీన్ ప్రజల మన్ననలు పొందిందని, అదే బాటలో బెల్లంపల్లి మండల క్యాంటీన్ కూడా శుచి, శుభ్రతతో కూడిన వంటకాలు చేసి మన్ననలు పొందాలని సూచించారు. క్యాంటీన్ ఆవరణలో డీఆర్డీవో కిషన్ పుట్టినరోజు పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో కిషన్, ఆర్డీవో హరికృష్ణ, ఎంపీడీవో మహేందర్, తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీవో శ్రీనివాస్, ఐకేపీ ఏపీవో శ్యామల, కార్యాలయ సూపరింటెండెంట్ వేణుగోపాల్, స్వయం సహాయక సంఘం సభ్యులు, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి విధులు నిర్వర్తించాలి

నస్పూర్, ఫిబ్రవరి 15 : మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిబ్బందికి అందిస్తున్న శిక్షణ ముఖ్యమైదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అనుసరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారంకలెక్టరేట్. సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కోసం 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కోసం 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

నేటి నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నస్పూర్, ఫిబ్రవరి 15: ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గతంలో అర్హత కలిగి ఉండి దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు ఈ నెల 16 నుంచి 28వ తేదీ వరకు మరొకసారి అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల నుంచి 3 పద్ధతుల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మొదటి పద్ధతిలో టోల్ ఫ్రీ నం. . 040-21111 040- 21111111 నంబర్ లో కుటుంబ పెద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వివరాలను పరిశీలించి ప్రాథమిక తనిఖీ నిర్వహిస్తామని, ఒకవేళ వివరాలు లేదంటే పైఅధికారులకు దరఖాస్తు పంపిస్తామని తెలిపారు. 2వ పద్ధతిలో ఎంపీడీవో కార్యాలయాలు, , మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, 3వ పద్ధతిలో ఆన్లైన్లో https://seeepcsurvey.cgg.gov.in వెబ్సైట్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని, పూరించి సమీపంలోని ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సమర్పించవచ్చని తెలిపారు.

వాటర్ ప్లాంట్లకు అనుమతి తీసుకోవాలి

చెన్నూర్, ఫిబ్రవరి 15: ప్రజల ఆరోగ్య దృష్ట్యా చెన్నూర్ పట్టణంలోని వాటర్ ప్లాంట్ యజమానులు తప్పని సరిగా ఐఎస్‌వో సర్టిఫికెట్‌తో పాటు ట్రేడ్ లైసెన్సులు కలిగి ఉండాలని మున్సిపాలిటీ కమిషనర్ మురళీకృష్ణ అన్నారు. చెన్నూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం వాటర్ ప్లాంట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ప్రతి నెలా నీటి పరీక్షల పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని యజమానులకు తెలిపారు.

ఈ నెల 23 వరకు గడువు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 15: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటి సెమిస్టర్ పరీక్ష ఫీజు ఈ నెల 23 తేది వరకు అపరాధ రుసుంతో చెల్లించేందుకు యూనివర్సిటీ అవకాశం కల్పించిందని ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. మార్చి 25న జరగబోయే సెమిస్టర్ 1, 3, 5 అపరాధ రుసుంతో రూ.500 ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చన్నారు. ఇతర వివరాలకు సెల్ 9494314314, సంప్రదించాలని చారు.

ఆరు నెలలకోసారి రక్తదానం చేయాలి

● ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు

రక్తదానం చేస్తున్న న్యాయవాది బోయ శ్రీనివాసులు సతీమణి శ్రీదేవి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 15: ప్రతి ఆరు నెలకోసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని మంచిర్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ న్యాయవాది బోయ శ్రీనివాసులు అన్నారు. మంచిర్యాల డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సతీమణి శ్రీదేవి కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యత, లాభాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జెస్ రామ్మోహన్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి నిరోషా, అడిషనల్ సబ్ జడ్జీ సంపత్, నరసయ్య, ఏవో రామబ్రహ్మం, బార అసోసియేషన్ అధ్యక్షులు జగన్ న్యాయవాదులు, మధుసూదన్ రెడ్డి, వినయ్ కుమార్, రెడ్ క్రాస్ కార్యదర్శి చందూరి మహేందర్, రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, ఎడ్ల కిషన్, అడ్వకేట్ మల్లారెడ్డి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

మందమర్రి, ఫిబ్రవరి 15: మందమర్రి మార్కెట్ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఆక్రమించి ఆక్రమ నిర్మాణాలు నిర్మించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) నాయకులు శనివారం మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీఎస్పీ చెన్నూర్ నియోజక వర్గం అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మార్కెట్‌లో పలువురు వ్యాపారులు రోడ్లు, కాలువలు, ఖాళీ స్థలాలను ఆక్రమించి బహుళ అంతస్థుల భవనాలను నిర్మిస్తున్నారని అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గాజుల శంకర్, ఎండీ మతీన్‌ఖాన్, బోర్లకుంట రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన వీడితే అద్భుత ఫలితాలు

జన్నారం, ఫిబ్రవరి 15 : విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు ఆందోళన వీడితే అద్భుతమైన ఫలితాలను సాధిస్తారని కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ అండ్ మోటివేషనల్ స్పీకర్ ప్రకాశ్ బానావత్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రణాళికతో చదవాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జీ రామన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

పాఠశాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 15: ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను మార్చి 30వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం కాగజ్ నగర్ మండలంలోని నజ్రుల్ నగర్ విలేజ్ నంబర్ 3లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులలో అదనపు తరగతి గది నిర్మాణాన్ని పరిశీలించి ఇంజినీరింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత అధికారులతో పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మార్చి 30వ తేదీలోగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలను సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలో కాంపోనెంట్ వారీగా సంబంధిత గైడ్ లైన్స్ అందించాలని సెక్టోరియల్ అధికారి అబిద్ అలీని ఆదేశించారు. ప్రధానమంత్రి శ్రీ పథకంలో భాగంగా పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మంజూరైన నిధులను ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేసి అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వంటశాలను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాలలో పాత మూత్రశాలలను పాఠశాల నిధుల నుంచి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.

వందశాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి

అంగన్వాడీల పిల్లల సంక్షేమానికి చర్యలు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 15: అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గం మార్కెట్‌లోని సాక్ష్యం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లల పోషణ, పారిశుధ్యం, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మూత్రశాలలు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో విధులు నిర్వహించే అంగన్‌వాడీ కార్యకర్తలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వందశాతం వసూలు చేయాలి

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 15: కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో మార్చి 31 వరకు ఆస్తి పన్నును వసూలును వంద శాతం పూర్తి చేయాలని దనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. కాగజ్‌నగర్‌లో పన్ను వసూలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ అంజయ్య మాట్లాడుతూ రూ.3.92 కోట్లు పన్నుల లక్ష్యం ఉందని ఇప్పటి వరకు రూ.1.80 కోట్లు పన్ను వసూలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో 7 ప్రత్యేక బృందాలు పన్నులు వసూలు చేస్తున్నారని, నిర్ణీత గడువులోగా పన్ను వసూలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ క్రాంతి, రెవెన్యూ అధికారి రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, వార్డు అధికారి, బిల్ కలెక్టర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

'ఆస్పిరేషనల్ కార్యక్రమంపై అంచనాలను రూపొందించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 15: ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన పనుల అంచనాలతో వెంటనే నివేదిక రూపొందించి సమర్పించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. కలెక్టరేట్‌లో ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన 3 కోట్ల రూపాయల నిధులతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా విద్యాధికారి గుమ్మాన్యుయేల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సురేశ్, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, అదనపు డీఆర్డీవో రామకృష్ణ, ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం సమన్వయకర్త మణి వేలు, అధికారులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చి..నిరసన తెలిపి..

మట్టితో గుంతలు పూడ్చుతున్న మాజీ కౌన్సిలర్ దెబ్బెటి తార

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 15: ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ కౌన్సిలర్ దెబ్బెటి తార మట్టితో రోడ్డు గుంతలు శనివారం పూడ్చుకున్నారు. పట్టణంలోని కాపువాడలో నివాసం ఉండే మాజీ కౌన్సిలర్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని తానే మట్టిపోసి గుంతలు పూడ్చి వేశారు. కొత్త రోడ్డు నిర్మించకపోయినా కనీసం గుంతలను కూడా అధికారులు పూడ్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో చాలా కాలనీల్లో ఇదే పరిస్థితి ఉందన్నారు. అభివృద్ధి పనులకు ఇప్పటికీ బిల్లులు రాలేదని, దీంతో గుత్తేదారులు సైతం అభివృద్ధి పనులు చేపట్టడం లేదని తెలుస్తున్నది.

దాతల సహకారంతో బోర్‌వెల్

కౌటాల, ఫిబ్రవరి 15: కౌటాల మండలంలోని తాటిపల్లి (కుర్తా) గ్రామంలో దాతల సహకారంతో బోర్‌వెల్ నిర్మించినట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మహేశ్, అధ్యక్షుడు దత్తు శనివారం తెలిపారు. మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎడ్ల పందేల పోటీలు

కౌటాల, ఫిబ్రవరి 15: కౌటాల మండలంలోని మోగడ్ దగడ్ గ్రామంలో ఎమ్మెల్సీ దండె విఠల్ శనివారం ఎడ్ల పందేల పోటీలను ప్రారంభించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల పందెం పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఆనవాయితీగా ఎడ్ల పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ నెల 20 న చలో విద్యుత్ సౌధ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 15: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల కన్వెన్షన్ డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ నెల 20న విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వెన్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆత్రం మారుతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఈ కార్యాలయ ఆవరణలో చలో విద్యుత్ సౌధ కార్యక్రమం పోస్టర్‌ను జేసీసీ నాయకులతో కలిసి విడుదల చేశారు. తెలంగాణలో 20వేల మంది ఆర్టిజన్స్ పనిచేస్తున్నారని వీరికి విద్యార్హతలను బట్టి సబ్ ఇంజినీర్లు, జూనియర్ అసిస్టెంట్, జేఎల్ఎం, ఆఫీస్ సబార్డినేట్ గా కన్వెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు బస్సు యాత్రలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆర్టిజన్స్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి ఏకాంబరం, ప్రేమ్ సాగర్, శ్యామ్ రావు, సతీశ్, మధు తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీల కోసం 'చలో హైదరాబాద్'

చలో హైదరాబాద్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

రెబ్బెన, ఫిబ్రవరి 15: ఆరు గ్యారెంటీల అమలు కోసం ఈ నెల 20న నిర్వహించనున్న చలో హైద్రాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండారి తిరుపతి పిలుపునిచ్చారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సివిల్ కార్యాలయం వద్ద శనివారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్ విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి 14 నెలలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇందుకు నిరసనగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు అధ్యక్షుడు అరికిళ్ల పోశం, కార్యదర్శి గోలేటి శ్రీనివాస్, నాయకులు చందు, భీమేశ్, నరేశ్, శేఖర్, లక్ష్మి, ఈశ్వరి, తార, భాగ్యలక్ష్మి, శంకరమ్మ, కవిత, మల్లీశ్వరి లతో పాటు పలువురు ఉన్నారు.

డీపీవో సమీక్ష

వాంకిడి, ఫిబ్రవరి 15: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన డీపీవో భిక్షపతి గౌడ్ అన్ని అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.. అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల లోగా వంద శాతం ట్యాక్స్ కలెక్షన్ చేసి, ఆన్‌లైన్లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. నర్సరీల నిర్వహణ, శానిటేషన్, ట్యాక్స్ జీపీల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతిని తెలుసుకున్నారు. నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీవో ఖాజా అజీజొద్దీన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ

రెబ్బెన, ఫిబ్రవరి 15: గోలేటిటౌన్‌షిప్ లో గల అనాథాశ్రమంలో శనివారం పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసినట్లు కోట సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బూడిద గోపాలకృష్ణ, పోటు బాపురెడ్డి, అజ్మీరా రాజేంద్రప్రసాద్, అజ్మీరా కృష్ణ ఉన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 15: జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో 1979 నుంచి చదువుకున్న పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం నేడు ఆ పాఠశాలలో నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర రావు తెలిపారు. విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా ప్రపంచ రేడియో దినోత్సవం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 15 : మహర్షి సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రపంచ రేడియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ సంజీవ్ కార్యక్రమ పోస్టర్ ని ఆవిష్కరించారు. అనంతరం రేడియో పనితీరుని వివరించారు. అనంతరం మహర్షి సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు, కార్యక్రమ నిర్వాహకుడు భరత్ రుషి ఇద్దరు రేడియో జాకీల మధ్య సరదాగా జరిగిన సంభాషణ రూపంలో రేడియో చరిత్రని విద్యార్థులకు వివరించారు. సంహిత, జాహ్నవి, కార్తికేయ, నిఖిలేష్ నందన్ రేడియో జాకీలుగా అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తయారు చేసిన రేడియో మోడల్స్ ని ప్రదర్శించారు. రేడియో సంబంధిత క్విజ్ తో పాటు కొన్ని సరదా ఆటలను ఆడించి అలరించారు. వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన తెలుగు ఉపాధ్యాయులు మధు, సోషల్ ఉపాధ్యాయులు ప్రదీప్ ఉత్తేజకరమైన వ్యాఖ్యానంతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద రెడ్డి, అకడమిక్ కో-ఆర్డినేటర్ నాగరాజు, డీన్ సతీష్, ప్రైమరీ ఇంచార్జ్ సౌజన్య, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి పల్లవి, వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మహేశ్, సతీశ్, సుమ పాల్గొన్నారు.